
# గౌతమి



ప్రతి హైందవుడు పవిత్రంగా పూజించే 'గోమాత'ను కసాయివాడికి అప్పగించిన కర్కోటకుడు!

**నా పేరు గౌతమి. నేను పుట్టగానే మా అమ్మ గంగ చనిపోయింది. నేను ఈ భూమిమీద పడి కన్నుతెరిచినప్పటినుండి నా ఆలనా, పాలనా అంతా లక్ష్మీదేవే చూసుకుంది. కాబట్టి ఆవిడే మా 'అమ్మ' అని చెప్తే బాగుంటుందేమో!**

అమ్మ నాకు పాలపీకతో పాలు పట్టేది. స్నానం చేయించేది ముఖానికింత పసుపురాసి బొట్టుపెట్టేది. నా మెడలో గంటలు మువ్వలు కట్టి నేను చెంగుచెంగున ఎగురుతుంటే నా గంగడోలు నిమిరి ముద్దుపెట్టుకుని మురిసిపోయేది. గోదావరి నది ఒడ్డుకి మేతకి వెళ్ళి అక్కడే నా తల్లి నన్ను కన్నదిట. అందుకే కాబోలు అమ్మ నాకు గౌతమి అని పేరుపెట్టింది.

నన్ను అమ్మ ఎప్పుడూ గోవుగా చూసుకోలేదు. స్వంత బిడ్డలాగే చూసుకుంది. నాతో మాట్లాడేది. ఆటలాడేది. నేనూ నా భాషలో జవాబి

హోతా పద్మినీదేవి

వేదాన్ని.

అమ్మ నాకు మూడు పూటలా కడుపు నిండా తిండి పెట్టేది. పచ్చజొన్నలు, ఉలవలు, తవుడు తెలకపిండి ఒకటేమిటి నాకు అవన్నీ తింటూంటే పంచభక్ష్య పరమాన్నాలూ తింటున్నంత ఆనందంగా ఉండేది. అమ్మ ప్రేమపూరితంగా నా నోటికందించే పచ్చగడ్డి పరకలు, అరటి పళ్లు నాకెంతో ఇష్టం. ఉదయం లేవగానే అమ్మ నా చుట్టూ ముమ్మారు ప్రదక్షిణం చేసి నా తోక ముట్టుకుని నమస్కరించాకే మిగిలిన పని ప్రారంభించేంది.

స్నానం పూజ అవగానే భీముడు నీళ్లు తోడి పోస్తుంటే నా ఒళ్లంతా గడ్డితో తోమి స్నానం చేయించేది. ఆ పైన నా ముఖానికి పసుపురాసి కుంకం బొట్టు పెట్టి పూలతో పూజించేది.


అమ్మకి తన ఒక్కగా నొక్క కొడుకు శివశంకరం కంటే కూడా నేనంటేనే ఎక్కువ ఇష్టం. అది అతనికి అసూయని కల్గించేది కాబోలు అమ్మపై విసుక్కునేవాడు.

''అస్తమానికి గౌతమి గౌతమి అంటూ ఆ దూడని ముద్దులాడతావేంటమ్మా నువ్వు?'' అని.

దానికి అమ్మ ఇచ్చిన సమాధానం ఇది 'నీకు ఆకలివేస్తే అమ్మా అన్నం పెట్టు అని అడగగలవు దానికి ఆకలి వేసినా ఏదైనా బాధ వచ్చినా చెప్పుకో దానికి నోరులేదు. అందుకే అదంటే అంత శ్రద్ధ!''

మూడేళ్ల తర్వాత నేను ఒక పెయ్యదూడకి జన్మనిచ్చాను. నేను ఆదూడని భూమి మీదకు తీసుకువచ్చే ప్రయత్నంలో పడుతున్న బాధను చూసి అమ్మ కన్నీళ్లు పెట్టుకుంది. బహుశా నన్నుకని చనిపోయిన మా అమ్మని తలుచుకుని నేనేమైపోతానో అని భయంతో కాబోలు! ఆవిడ కన్నీళ్లు చూసిన నాకూ కన్నీళ్లు వచ్చాయి. సాటి మనిషి కష్టాలను పట్టించుకోని ఈ ప్రపంచంలో గోవునైన నాపై ఆవిడ చూపించే ప్రేమ, వాత్సల్యాలు నన్ను కదిలించాయి. ఎలాగైతేనేం ఆ గండం నుంచి గట్టెక్కాను. శనివారంనాడు పుట్టిన ఆ పెయ్యదూడకి అమ్మ అలివేలుమంగ అని పేరు పెట్టింది. మంగా అని పిలిచేది.

మంగపుట్టిన మూడవ రోజున పాలు పిండడానికి భీముడు నా పొదుగులో చెయ్యిపెట్టాడు. నాకు చక్కిలిగింతగా ఏదోగా అనిపించి గింగిరాలు తిరిగి వాడిని కాలితో తన్నాను. అంతకంటే ఏం చెయ్యాలో ఆ ఖంగారులో నాకు తోచలేదు. నేను తన్నిన తన్నుకి వాడు అల్లంత దూరానపడి నన్ను తిడుతూ లేచాడు. లేస్తూనే కర్ర తీసుకుని నా



ఆనక నా తప్పు కాదు

'బాబూ నీ పేరేమిటి.. ఇంద ఈ చాక్లెట్లు తీసుకో.' 'ఎందుకండీ అనవసరంగా మీరనుకున్నట్లుగా మా ఇంట్లోకెళ్లిన అమ్మాయి మా అక్కయ్య కాదు. మీ చాక్లెట్లు తిన్నాక తెమ్మంటే నావల్ల కాదు.'

— ఎస్.రమేష్, నర్సాపురం

వీపుపై బలంగా కొట్టాడు.

పుట్టినది మొదలు అమ్మ ప్రేమని తప్ప ఎవరి కోపాన్ని రుచిచూడని నేను వాడు కొట్టిన దెబ్బకి ఓర్చుకోలేకపోయాను. వాడు మళ్లీ మరో దెబ్బ వేశాడు.




అప్పుడే సరిగ్గా అక్కడికి వచ్చింది అమ్మ.

''అయ్యో! అయ్యో! నోరులేని జీవాన్ని ఎందుకురా అలా కొడుతున్నావ్!'' అంటూ వాడి చేతిలో కర్రను లాక్కుంది.

''రెండు దెబ్బలు వెయ్యకపోతే పాలిస్తాదేటమ్మా! ఇంక చూడండి. దారిలోకి వచ్చి తీరుద్ది ఇదిస్తాదో దీని తలలోని జేజమ్మ ఇస్తాదో పాలు''

''దాన్ని అలా హింసించి పాలు తియ్యవద్దురా!''

'' అమ్మగోరూ! మీకు పశువు కొత్తకాని మాకు కాదు. తొలి చూలుగందా పొదుగులో చెయ్యి పెడితే చక్కిలి గింతలు పుట్టి ఒక తాపు తన్నినాది. దాన్ని నాలుగు కొట్టి భయపెడితేగానీ పాలివ్వదు. మొదటి రోజు కదా కాస్త హడావిడి చేస్తది.'' అంటూ భీముడు పాలతప్పేలా పుచ్చుకుని నా దగ్గరికి వచ్చాడు.

నేను బెదిరి కట్టుకొయ్యచుట్టూ తిరగడం మొదలుపెట్టాను.

భీముడు మళ్లీ నన్ను కొట్టబోయాడు. ''ఒరేయ్! దాన్ని కొట్టావంటే నిన్ను చంపేస్తాను!'' అమ్మ అపరకాళికలా గర్జించింది.

దాంతో వాడు కాస్త వెనక్కి తగ్గాడు. ''కొట్టందే పాలు ఇవ్వదమ్మగోరూ! మీరు లోపలకి వెళ్లండి నేను పాలుపిండి తెస్తాను.''

''నువ్వసలు దాన్ని ముట్టుకోవద్దురా! నోరులేని పశువును కొడతావురా పో అవతలికి.''

''ఇదంతా విపరీతమమ్మా! భీముడు పాలు ఇవాళే కొత్తగా పిండుతున్నాడేమిటి? కొన్నేళ్లుగా ఈ ఊళ్లోని ఆవులన్నీ వాడి చేతిలో తేరినవే. వాడు పాలు తీస్తాదుగానీ నువ్వు లోపలకిరా!'' శివశంకరం అన్నాడు.


''నువ్వు నోర్మూయ్యి!'' అమ్మ కసిరిందతన్ని. భీముడి చేతిలో పాల తప్పేలా లాక్కుంటూ అంది.

''నేను పాలు తీస్తాను కానీ, నువ్వెళ్ళి గడ్డిమోపు పట్రా''

''మీరు పాలు తీస్తారా? అలవాటులేనిదే ఇవ్వదమ్మగారూ''

''అదే అలవాటవుతుంది,'' అమ్మ మోకాళ్ల మధ్యపాల తప్పేలా పట్టుకుని నా పొదుగులో చెయ్యి పెట్టింది. అమ్మ హస్త స్పర్శతో నాలో క్షీరధార ఉప్పొంగింది. అది మొదలు ప్రతిరోజూ నా పాలు పిండడం అమ్మ దినచర్యలో భాగమైంది.

అమ్మ ఇంట్లో సరిపడగా మిగిలిన పాలు ఇరుగు పొరుగులకి పోసేది తప్ప అమ్మేది కాదు. పాలు



ఉన్నా లేనట్టే!

'ఏరా సోము మీ నాన్న ఉన్నాడా?'

'లేదండి'

'అదేంటిరా నేను ఇప్పుడే కదా చూశాను మీ నాన్న ఇంట్లో కెళ్లడం'

'మా నాన్న సంగతి మీకు తెలియదండి ఇంట్లోఉండి లేదని చెప్పేస్తాడు.'

—ఎస్.రమేష్,నర్సాపురం


తోడేసి మజ్జిగ చిలికి మజ్జిగా పంచిపెట్టేది.

పదిసంవత్సరాలు గడిచిపోయాయి. ఈ పది సంవత్సరాల్లో ఎనిమిది మంది పిల్లలకి తల్లినయ్యాను నేను. ఎనిమిది మందిలో నాలుగు గిత్తదూడలు. నాలుగు పెయ్యదూడలు.

రాముడు, లక్ష్మణుడు, అయ్యప్ప, శివన్న నాటి పేర్లు. ఆడపిల్లలకి కామాక్షి, గంగ, కళ్యాణి అని పేర్లు అమ్మే పెట్టింది. వీటిల్లో కామాక్షి నలుపు తెలుపు మచ్చలున్నదూడ. మిగతావీ అందమైనవే. దేని అందం దానిదే.

ఒకరోజు శివశంకరం మరో ఉపద్రవం సృష్టించాడు.

"పెయ్యదూడలైతే పాలు ఇస్తాయి కాబట్టి ఉంచుకో అంతేగాని ఈ గిత్తదూడలు మనకెందుకమ్మా! భూమిలేదుకదా దున్నుతాయని ఆశపడడానికైనా వీటన్నింటిని మేపడానికి బోలెడు ఖర్చు అవుతుంది అమ్మ పారేద్దాం."




అమ్మ అంగీకరించలేదు.

"నా కంఠంలో ప్రాణం ఉండగా అమ్మను. ఇంట్లో పుట్టిన దూడను అమ్ముకుంటే దరిద్రం చుట్టుకుంటుంది? మరోసారి ఆ ప్రస్తావన నా దగ్గర తేవద్దు"

ఆ విషయమై అమ్మకీ శివశంకరానికీ మధ్య వాగ్వివాదం జరిగింది.

ఒక రోజు ఇద్దరు మనుషులు మేం ఉంటున్న శాలలోకి వచ్చారు. వాళ్ల చేతుల్లో పలుపులున్నాయి. చూడగానే నాకు అర్థమైంది. వాళ్ళు నా బిడ్డలను నా నుంచి వేరు చెయ్యడానికి వచ్చారని. బాధతో, భయంతో మొరపెత్తి అరిచాను.

అమ్మ శాలలోకి వచ్చింది.

"గౌతమీ! నీ బిడ్డలను ఒక భూస్వామి ఇంటికి పంపిస్తాను. అక్కడ వాళ్లు సుఖిస్తారు. నువ్వేమీ దిగులు పడకు!" అంది నా తల నిమురుతూ నా కామె మాటలు ఓదార్పునిచ్చాయి. అమ్మ అబద్ధం చెప్పదు. నాకు అన్యాయం చెయ్యదు. నాకు తెలుసు.

ఆ మనుషులు శివన్నకి, అయ్యప్పకి లంకె వేశారు. రాముడు లక్ష్మణుడు ఆ ఇంటి నుంచి వెళ్ళడానికి ఒక పట్టాన అంగీకరించలేదు. పేచీ పెట్టాయి. అమ్మ వాటిని బుజ్జగించి పంపింది.

ఆ మనుషులు వాటిని తోలుకెళ్తుంటే అమ్మ కన్నీళ్ళు ఆపుకుంటూ చెప్పిన మాటలు నాకిప్పటికీ గుర్తున్నాయి.

"దూడలని జాగ్రత్తగా చూసుకోండి నాయనా! కొట్టకండి నోరులేని జీవాలు. శివన్నకి అరటి పండు పెట్టవద్దని మీ అయ్యగారికి చెప్పు. వాడికి అరటి పండు పడదు."

"చిత్తం. తమరేమీ దిగులు పడకండమ్మాగారూ! మా అయ్యగార్కి దూడలంటే ప్రాణం. జాగ్రత్తగా చూసుకుంటారు." వాళ్ళు పోమీ ఇచ్చారు.

వాళ్ళు వాటిని తోలుకెళ్ళాక, అమ్మ నా దగ్గరే చాలా సేపు కూర్చుండిపోయింది.

బిడ్డలను దూరం చేసుకున్న నా బాధకంటే ఆవిడ బాధే ఎక్కువని నాకు తెలుసు.

రోజులు గడిచిపోతున్నాయి. కామాక్షి తర్వాత మళ్లీ చూడుకాని నాకు వయసు పైబడుతోందని నాకూ తెలుసు. పూటకి మూడు సేర్లు పాలిచ్చే నేను అరలీటరు పాలు కూడా ఇవ్వకపోవడం శివశంకరానికి గుర్రుగా ఉండేది.

"ఎందుకమ్మా! మేత దండుగ!" ఎవరికైనా ఇచ్చేద్దాం అన్నాడు.

'ఏం మనిషి తాగినన్నాళ్లూ నా పాలు తాగి నా వలన నాలుగు పాడి ఆవులని పొందిన విశ్వాసమైనా లేకుండా వట్టిపోయిన నన్ను అమ్మేద్దామనుకుంటున్నాడు!' నాకు కన్నీళ్ళొచ్చాయి. రేపు నేనూ ముసలిదాన్నయి మంచాన పడితే నా వలన ఏ ప్రయోజనమూ లేదని నన్నూ వీధిలో పారేస్తావా?"

అమ్మ కోపంగా బాధగా అడిగింది.

" అది కాదమ్మా..." శివశంకరం మరేమీ మాట్లాడలేకపోయాడు.

పాడి ఆవుగా ఉన్నప్పుడు, వట్టిపోయినప్పుడు అప్పుడూ ఇప్పుడూ ఒకలాగే నన్ను ప్రేమగా ఆదరంగా చూసేది అమ్మ.

మళ్ళీ అమకోసి ఉపద్రవం వచ్చిపడింది. బందర్లో వున్న తన చెల్లెలుకి సుస్తీగా ఉందని అమ్మ ఊరికి వెళ్లింది. ఆవిడ వెళ్ళిన క్షణం నుంచీ నా కష్టాలు ప్రారంభం అయ్యాయి.

నాకు వట్టి గడ్డి పరకలు విదిలించి భీముడు పాడి ఆవులకి మాత్రం దాణా గింజలు, తవుడు పెట్టాడు. నా బిడ్డలు కడుపునిండా తింటున్నాయని తృప్తిగా ఉన్న నాకు అమ్మ పెట్టే తిండి గుర్తొచ్చి నోరూరేది. ఆ రాత్రి కడుపులో మెలిపెట్టే ఆకలిని భరించలేక పలుపు తాడు తెంచుకుని అక్కడున్న మందార మొక్కలపై పడ్డాను. తృప్తిగా లేత ఆకులని తింటున్న నా వీపుపై బలంగా దెబ్బ తగిలింది.

పారిపోతూనే వెనుదిరిగి చూశాను శివశంకరం.

"దరిద్రపు ఆవు బంగారం లాంటి మొక్కలను నాశనం చేసింది!" అతను క్రోధంగా నన్ను మరో రెండు కొట్టి మళ్ళీ పలుపుతో గుంజకి కట్టేశాడు.

అప్పుడుకాని నేనెంత తప్పుచేసి చేశానో అర్థం కాలేదు.

మరునాటి ఉదయం భీముడు పాలు పిండడానికి వచ్చినప్పుడు శివశంకరం వాడికి నన్ను చూ

పెంచి అడుగుతున్నాడు.

''దీని సంగతేంటిరా? ఇంక చూడు కట్టదో'

''ఇంకేం నాబంనేదు బాబూ! దానికి వయస యిపోయింది. దొడ్లో అలంకారంగా ఉండవలసిం దేకానీ ఇంక చూడూ కట్టదు. పాలూ ఇవ్వదు.'' అన్నాడు వాడు.

''అమ్మేద్దామంటే ఒప్పుకోదు అమ్మ. తిండి దండగ'' నిసుక్కున్నాడతను.

ఆ సాయంకాలం ఒక బుర్రమీసాల వ్యక్తి భీము డు శివశంకరంతో బాటు శాలలోకి వచ్చాడు.

నా దగ్గరగా వచ్చి నన్ను అన్ని కోణాలలో నుండి పరీక్షగా చూశాడు.

"ఎనిమిది వందలు!"అన్నాడు భీముడు.

" అయిదు వందలిచ్చి కొన్నా నాకు నష్టమే! ఇది చూడుఆవైనా కాదు!"అన్నాడు ఆ వ్యక్తి.

వాళ్ళమాటలని బట్టి శివశంకరం నన్ను ఆ వ్యక్తికి అమ్మెయ్యాలనుకుంటున్నాడని అర్థమైం ది.

అమ్మ ఊళ్లో లేకుండా వాళ్ళెంత దారుణానికి తలపడ్డారో అర్థమయింది నాకు.

కాసేపు బేరం కొనసాగింది. నోట్లు చేతులు మారాయి. ఆవ్యక్తి నన్ను తోలుకెళ్లడానికి సిద్ధపడ్డా డు. నేను గింజుకున్నాను అతని వెంట వెళ్లడానికి నా అసమ్మతిని తెలియజేస్తూ భీముడు నా ముందు రెండు కాళ్లకి బంధాలువేసి నేను పారిపోడానికి వీల్లేకుండా చేశాడు. నన్ను తోలుకెళ్ళిన ఆ వ్యక్తి నన్ను మరో వ్యక్తికి అమ్మేశాడు. అతను నన్ను ఒక కసాయి వాడికి అమ్మేశాడు.

అంతకు ముందే అక్కడ నా లాంటి ఒక ఆవుని నరికేసినట్టున్నారు. అక్కడంతా రక్తం మాంస ఖండాలు.

అమ్మ ఇంట్లోంచి బయటపడిన మరుక్షణమే నాకు జీవిస్తాననే ఆశ, నమ్మకం పోయాయి. గౌత మిగా అమ్మచేత సేవలు చేయించుకుని నా రక్తాన్ని క్షీరధారగా మార్చి ఎందరికో పంచిపెట్టిన నేను ఈ నాడు వట్టిపోయిన ఆవుని. నేడో రేపో నన్ను ఈ కసాయివాడు నరికేస్తాడు. నా చర్మాన్ని వలిచి అమ్ముకుంటాడు.

అదుగో రానే వచ్చాడు వాడు! ఒంటిమీద గోచీ తప్ప మరే వస్త్రమూలేని వాడు నల్లగా తుమ్మమొద్దులా ఉన్నాడు. వాడి చేతిలో పదునైన కత్తి మెరుస్తోంది.

నేనుమూగగా ఏడుస్తున్నాను.

గోమాతను పూజించే పవిత్ర దేశం ఇది. కానీ డబ్బుకోసం కక్కుర్తిపడి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్లుగా నా లాటి ఆవులను కసాయివాడికి



కొద్దిగా.. కొద్దిగా..


'ఏవోయ్ ఈ జత ఆరేసాను అన్నావ్ మురికి వదలలేదేమిటి?'

'టి.వి అడ్వర్టయిజ్‌మెంట్ చూసి నేలికి కొద్దిగా.. సబ్బు రాసుకుని ఉతికానండి అందుకే అలావున్నాయి.'

—ఎస్.రమేష్, నర్సాపురం

అమ్మేసే మనుషులు ఈ దేశంలో ఉన్నారు.

నేనిప్పుడు కసాయివాడి కత్తికి బలికాబోతున్న బలి పశువును.



'గౌతమీ!'

ఎవరిదా పిలుపు

'గౌతమీ' మరలా వినిపించింది. అది పిలుపు కాదు. ఆక్రోశంగా ఉంది. హృదయాన్ని పిల్చుకు వస్తున్న ఆర్తనాదంలా ఉంది.

'గౌతమీ!'

ఎవ్వరిదా పిలుపు! అమ్మదయా! అమ్మ ఇక్కడి కెలా వచ్చింది! అసలు ఎలారాగలదు? శివశంకరం నన్ను బుర్రమీసాల వ్యక్తికి అమ్మేశాక, నేను చేతు లు మారి ఆఖరికి ఈ కసాయివాడి కత్తికి బలికాబో తున్నానని ఎలా తెలుసుకోగలదు?

'గౌతమీ!'

సందేహంలేదు. అమ్మే! నాకు ఆ ఆఖరి క్షణం లో అమ్మ పిలుపు వెయ్యేనుగుల బలాన్నిచ్చింది.

'అంబా!' అరిచాను నోరవిత్తి కడుపులోని ప్రేగులు కదిలిపోయేలా.

'గౌతమీ!'

'అంబా!' అరుస్తూ నేను శరీరంలోని శక్తినం తటినీ కూడదీసుకుని పలుపు తాడు తెంచి పారి పోను నన్ను పట్టుకోబోయిన కసాయివాడి గుండెల పైన కొమ్ములతో ఒక్కపోటు పొడిచి బయటికి పరిగెట్టాను.

ఎదురుగా అమ్మ. ఆవిడ కళ్లల్లో అశ్రుధార.

'గౌతమీ' అమ్మ నన్ను పట్టుకుని నా ముఖాని కి ముఖం చేర్చి ఏడుస్తోంది.

ఎదురుగా భీముడు, శివశంకరం దోషుల్లా తాము చేసిన తప్పుని అంగీకరిస్తున్నట్టు తలదించు కుని నిలబడి ఉన్నారు.

ఇప్పుడు నాకు వాళ్ళని చూసినా భయం వె య్యలేదు. నన్ను కంటికి రెప్పలా కాచుకోడానికి అమ్మ వుంది. నాకేం భయం అమ్మచేతులని నాకు తూ నా ప్రేమను వ్యక్తపరిచాను.

అమ్మ నా ఒళ్ళంతా ప్రేమగా నిమిరింది. తర్వాత కొంత డబ్బుతీసి ఆ కసాయివాడివైపు విసిరింది.

''ఇదుగో! ఈ డబ్బు కోసమే కదూ ఈ నోరులేని జీవాన్ని చంపాలనుకున్నావు! తీసుకో శంకరం! పశువులను నరికి డబ్బు సంపాదించడం ఆ కసాయివాడి వృత్తి. కానీ ప్రతి హైందవుడు పవిత్రంగా పూజించే గోమాతను కసాయివాడికి అప్పగించిన నువ్వు ఆ కసాయివాడికంటే కర్కో టకుడివి. క్రూర మృగాలు కూడా తమకు హాని చేసే మనిషినే వధిస్తాయి. కానీ నువ్వు గోవు పాలను పిండుకుని తాగి, దాని మాంసాన్ని విక్ర యించడానికి సిద్ధపడ్డావు. నువ్వు చేసిన మహాపాత కానికి ప్రాయశ్చిత్తమేమిటో ధర్మజ్ఞులను అడిగితె లుసుకొని మరీ నా ఇంట్లో అడుగుపెట్టు!'' అమ్మ వరవరా ముందుకి నడిచింది. ఆమె వెనుకే నేను!